


ప్రఫుల్లచంద్ర

పందిట్లో పెళ్ళి....

హిందూ వివాహాలు మరపురాని వేడుకలు! చిరస్మరణీయ మధుర వేడుకలు! ఇతరమతాల్లో యిన్ని వేడుకలుండవు.

పెళ్ళి కావలసినవారు—ఈ వేడుకల్ని చూస్తూ తియ్యని కలలు కంటూ మధురోహాలల్లో తేలిపోతూవుండగా, పెళ్ళయిన కొందరు—కోల్పోయిన తమ స్వేచ్ఛను తలచుకొని కాబోలు వేడి నిట్టూర్పులు విడుస్తున్నారు.

అవివాహితులు తగిలించుకోడానికీ, వివాహితులు వదిలించుకోడానికీ— తహతహలాడించేది వివాహం!—అని ఎవరన్నారోగాని నవ్వు వచ్చింది పెళ్ళి చూస్తున్న మధుమూర్తికి. వివాహబంధాన్ని వదిలించుకోవాలని ఏనాడూ తను తహతహలాడలేదు. ప్రేమించిన మాధవికి అన్యాయం చేసినట్లు మొదట్లో బాధపడినా, సుహాసిని సహనంతో సహకరిస్తూ మాధవిని మరపింపజేసింది. నిజానికి తమది సుఖసంసారం .... ఆదర్శ దాంపత్యం....అని సన్నిహితులు పొగడుతూవుంటారు.

ఒక్కసారిగా మంగళవాద్యాలు మార్మోగాయి. అక్షతలువర్షించాయి, రాంబాబు మూడు ముళ్ళూ వేసి ఆమెను బంధించాడు. కాదు, తానే బంధితుడయాడు

ఇక వెళ్దామని — సుహాసినికోసం చుట్టూ చూసాడు మధు. స్త్రీల గుంపులో మధ్య.... అక్కడ....సుహాసిని....ఆమె ప్రక్కనే నీలం పట్టుచీర కట్టుకున్న ఆమె....ఆమేనా?

ఆమెకూడా అప్పుడే .... సరిగా అప్పుడే మధుని చూసింది. అంతే. పరిసరాలను మరచినట్టు అలానే వుండిపోయింది. ఆమెముఖంలో అపుకోలేని ఆవేశం....ఉద్వేగం....

ఆమె అప్పటికే చుట్టూవున్న అమ్మలక్కల దృష్టిని ఆకర్షించింది. వాళ్ళందరూ మధువైపు వింతగా చూడసాగారు.

ఆ చూపులు తూపుల్లా గుచ్చుకోగా మధు కళ్ళు వాలిపోయాయి. తప్పుచేసి దొరికిపోయిన వాడిలా గుండెలో కరకర. కాళ్ళలో వణుకు....

అతనిని రక్షించడానికే నన్నట్టు సుహాసిని వచ్చేసింది "ఇక వెళ్దామా?" అంటూ.

* * *

ఆటోలో....చీకటిలో....

"ఇందాక నీ ప్రక్కనే వున్న నీలం పట్టు చీర....?"

"ఆవిడ మాధవి....మీ ఆఫీసులో పనిచేసే సత్యమూర్తి భార్య"

ఇక మాటల్లేవు.

మధు గుండెల్లో గుబులు.... ఏనాటిమాధవి! ఇప్పుడిలా హఠాత్తుగా ప్రత్యక్షమౌతుందని ఊహించాడా ఏనాడైనా?

మాధవి .... మాధవి .... ఒకప్పుడు తనది కావాలనుకున్న మాధవి....యిప్పుడు?

ఆ ఊళ్ళో కాలేజీ, బీచ్ లేకపోతే తమ "ప్రేమ" అంత త్వరగా విజృంభించేది కాదేమో.

మాధవి ఒప్పులకుప్ప. వయారిభామ. ఆమె కోసం అందరూ అర్రులు చాచేవారు. తనూ ఆకర్షితుడైనా, గాంభీర్యత నటించి కాస్త దూరంగా వుండేవాడు. మరి తనలో ఏంచూసి మాధవి తనను ప్రేమించిందో యిప్పటికీ అర్థంకాదు తనకు, ఇతరులు ఆమెకోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నకొద్దీ ఆమె తనకు మరింత చేరువ కాజొచ్చింది.

అబ్బాయిలు ఆమెను "ఏడిపించడం" కాదుగాని ఆమే తిరగబడి అబ్బాయిల్ని ఏడిపించి ఆడరౌడీ అని పేరు సంపాదించింది. సున్నితంగా చెప్పాలంటే ఆమె ధైర్యంగల పిల్ల. ఆమెలో లోపం ఏదైనా ఉందంటే—అది నవలా వ్యామోహం. దొరికిన ప్రతి నవలా, కథా, సీరియల్ చదువుతుంది. అక్కడితో ఆగదు. హీరో, హీరోయిన్లలా మాట్లాడడానికి ప్రయత్నిస్తుంది. వారిలా జీవించడానికి ఉత్సాహపడుతుంది....

"దిగండి....ఇంటికొచ్చేసాం" అంటోంది సుహా.

బాహ్యస్పృహ లేనంతగా గతంలో కూరుకుపోయినందుకు సిగ్గుపడ్డాడు మధు.

ఇంట్లోకి వెళ్ళాక "మాధవి మీకు తెలుసా? ఆమె ఎందుకు మీవైపు అలా చూసింది? ఏమిటి కథ?"లాంటి ప్రశ్నలేవీ అడగలేదు సుహా. ఆమెలో గొప్పదనం అదే.

మంచం దులిపి "హాయిగా నిద్రపోండి.... గుడ్‌నైట్" అంది నవ్వుతూ. ఆ నవ్వులో—మీ గతంలో ఏ కథలున్నా, నేను క్షమించడానికి సిద్ధం—అన్న భరోసా కనిపించింది.

ఆమె ఔదార్యానికి జోహార్—అనుకున్నాడు మధు.

* * *

అలవాటుగా .... ఓ సాయంకాలం.... బీచ్‌లో....

రాజేశ్వరి గురించి చెబుతున్న మాధవి హఠాత్తుగా మౌనం వహించింది ఉలిక్కిపడినట్లు చూశాడు మధు నోరు సున్నాలా పెట్టి మధునే తదేకంగా చూస్తున్నదామె: సర్వం మరచినట్టు చూస్తున్న ఆ చూపులో. అబ్బ .... ఎంత ఆకర్షణ! ఆశ్చర్యంగా ఆమెనే చూస్తున్నాడు మధు.



మాధవి మాట్లాడుతోంది. వినడమేగాని మధు నోటికి అస్సలే పని వుండదు.

మాధవి మాట్లాడేదేమిటి?

నవలలూ, సినిమాలూ, హీరోలు, హీరోయిన్లూ. "అరుణ" అంటుంది. "హేమ" అంటుంది. "జయంతి" అంటుంది. "రాజశేఖర్, కళ్యాణ్" అంటుంది.

ఇవన్నీ ఎప్పుడో, ఎక్కడో విన్న పేర్లు లానే కనిపిస్తాయి మధుకు. కాని ఏ నవల్లోంచి ఊడిపడ్డారో తెలియదు.

అతడు నవలలు చదువుతాడు గాని పట్టించుకోడు. అందుకే అతనిని సంస్కరించవలసిన బాధ్యత తనమీద వేసుకుంది మాధవి.

ఒక రచయిత్రి-హీరో హీరోయిన్లు ఏఏ సందర్భాలలో ఎలా ప్రవర్తించారో, మరో రచయిత్రి అయితే ఆయా సన్నివేశాలను ఎలా మలిచేదో-వివరించేది. తన ఆరాధ్య రచయిత్రుల గురించి, ఆదర్శ నాయికల గురించీ ఊదరగొట్టి వదిలేది.

మధులో "బుచ్చిబాబు" పోలికలు చాలా వున్నాయట. "అందుకనే నేను నిన్ను ప్రేమిస్తున్నా" అంది ఒకసారి. ఈ మహానుభావుడు బుచ్చిబాబు ఎవరో కదా-అనుకున్నాడు మధు అతనిని అజ్ఞానంనుండి ఉద్ధరించడానికి మరో నాడు ఒక నవల అతని చేతిలో పెట్టి-దీనిలో నిన్ను నీవే చూసుకో-అంది. ఆ పుస్తకాన్ని వారం రోజులు తలగడ కింద పెటుకొని తర్వాత యిచ్చేస్తూ "అవునుస్మీ! నాలో బుచ్చిబాబు పోలికలున్నాయి" ఒప్పేసుకున్నాడు మధు.

"అవునా మరి! నీవు ఎదగాలోయ్-రాజశేఖర్ స్థాయికి" అంది.

"బుచ్చిబాబు-రాజశేఖరంగా మారిపోతే అనవసరంగా ఆ రచయిత్రులు కలహించుకుంటారు గాని నన్నిలా వుండనీ" అని తేల్చేసాడు మధు.

తర్వాత మాధవి-రాజేశ్వరి గురించి చెప్పింది; ఆమె తెగువ: సంఘంమీద తిరుగుబాటు: రచయిత ఆ పాత్రను మలచిన తీరూ. ఆవులిస్తూ వింటున్నాడు మధు.

బీచ్‌లో చీకటి చిక్కబడుతూ, జనం పలుచబడుతూ వుండగా, జంటలు మాత్రమే మిగిలి, పరిసరాలను మరిచి "ప్రత్యేక కార్యక్రమాల్లో" మునిగిపోతూ వుండగా....

రాజేశ్వరి గురించి చెబుతున్న మాధవి

హటాత్తుగా మౌనం వహించింది. ఉలిక్కి పడినట్లు చూసాడు మధు

నోరు సున్నాలా పెట్టి మధునే తదేకంగా చూస్తున్నదామె. సర్వం మరచినట్లు చూస్తున్న ఆ చూపులో.... అబ్బ.... ఎంత ఆకర్షణ!

"నోరు యిలా పెడితే అర్థం ఏమిటి?" కొంటెగా అడిగింది.

వణకుని అణచిపెట్టి చూపు వాల్చేశాడు మధు.

"కిస్ మీ యూ ఫూల్!" అర్థం చెప్పింది మాధవి నవ్వేస్తూ.

ఉలిక్కిపడ్డాడు మధు. ముద్ద మందారంలా ముడుచుకొని కూర్చుందామె. ఈమేనా అంత మాట అన్నది! అని ఒక క్షణం ఆశ్చర్య పడ్డాడు మధు.

"భయమా బుచ్చిబాబూ!" కవ్విస్తూ నవ్వింది.

ఆ స్వరంలో ఎంత ఆత్మీయత! నవ్వులో ఎంత మాధుర్యం! భయంలేదని నిరూపించుకోవలసి వచ్చింది మధు!

జీవితంలో మొదటి ముద్దు. మధురమైన అనుభవం. మధు ఆ మాధుర్యాన్ని పూర్తిగా ఆస్వాదించలేకపోయాడు. ఏదో ఉద్విగ్న భావం! ఏదో బెరుకు! ఆమెతో పరిచయం అంతటితో తుంచుకోవడం మంచిదని హటాత్తుగా అనిపించిందతనికి. ఆమె అక్కడితో ఆగిందిగాని, మరి కొంతదూరం లాక్కుపోతే.... ఆఁ.... లాక్కుపోతే?

తానందుకు సిద్ధంగా లేడా? పెళ్ళి చేసుకోబోతున్నారు కదా.... కాస్త ముందుకెళితేనేం?

పెళ్ళా? ఈమెనా?

ఆమె ధైర్యాన్ని తను భరించలేడు. ఇసుకలో తలదూర్చుకునే ఉష్ట్రపక్షిలా నవలల్లో తలదూరుకునే ఈమె-తనను సుఖపెట్టలేదు.

ఆ సంఘటన జరిగిన తరువాత ఆమెను తప్పించుకు తిరగడం ప్రారంభించాడు మధు. రెండు రోజులు తప్పించుకున్నాడు. మూడో రోజు ఆమె తిన్నగా మధు యింటికే వచ్చేసింది. ఆమె వెళ్ళిపోయాక "ఎవరురా ఈ గజ్జెలగుర్రం?" అని అమ్మ అడగనే అడిగింది. ఇక ఆమెను తప్పించుకునే ప్రయత్నం చేయలేదతడు.

డిగ్రీ పరీక్షలయాక.... ఓ సాయంకాలం.... బీచ్‌లో.... "నీలో రాజశేఖర్ శీవి, కళ్యాణ్ ఆస్తి, విజయ్ దర్పమూ లేకపోవచ్చు. కాని రాజేశ్వరీ, పార్వతిలను మించి నేను నిన్ను ప్రేమిస్తున్నా. దేవదాస్‌లా నీవు తాగుబోతువైనా, రాజశేఖర్‌లా తిరుగుబోతువైనా మరేం ఫర్వాలేదు. అసమాన ప్రేమతో అకుంఠిత దీక్షతో నిన్ను నేను దిద్దుకోగలను. నిన్ను ఆ హీరోలెవ్వరూ తాకని ఎత్తులో నిలుపుతాను.... ఎప్పుడు పెళ్ళి చేసుకుందాం?" అడిగింది మాధవి

హడలిపోయాడు మధు.

ఒకరోజు గడువిచ్చి మర్నాడు మళ్ళీ అడిగింది "నీ నిర్ణయం చెప్పుమధూ! మా నాన్నకి బదిలీ అయింది. వారం రోజుల్లో ఈ రాష్ట్రమే వదిలిపోతున్నాం"

అప్పటికేదో చెప్పి తప్పించుకున్నాడు మధు. మర్నాడే మేనమామగారి ఊరెళ్ళి, రెండు వారాలు తర్వాత వచ్చాడు.

"ఆ గజ్జెలగుర్రం నీకోసం రెండుసార్లు వచ్చిందిరా" అంది అమ్మ.

తర్వాత మాధవి సమాచారం అతనికి తెలియలేదు తెలుసుకోడానికి ప్రయత్నించనూ లేదు.

ఐదేళ్ళ తరువాత యిప్పుడిలా ప్రత్యక్షమౌతుందని ఎవరనుకున్నారు?

* * *

ఆఫీసులో.... సాయంకాలం....

"మీరు మా యింటికి టీకి రావాలి సార్!" సత్యమూర్తి అడిగాడు.

అతని స్వరంలో వణుకు కళ్ళలో మబ్బులు. ముఖంలో అయిష్టత!

"కింద ఆటో వుంది. రండిసార్!" మరో మాటకు అవకాశంలేనట్లు గిరుక్కున తిరిగి వెళ్ళిపోయాడు మూర్తి.

సత్యమూర్తి ఆహ్వానం వెనుక మాధవి వుందని తెలుస్తూనేవుంది. వారింటికి వెళ్ళాలా? వద్దా? వెళ్ళకపోతే మాధవి తిన్నగా తన యింటికే వచ్చేయవచ్చు. లేదా ఆఫీసుకే రావచ్చు అమ్మో! వెళ్ళడానికే నిర్ణయించుకున్నాడు మధు.

---



## మూడో పెళ్ళి

ముచ్చటగా మూడు పెళ్ళి చేసుకుని కాంతాన్ని కాపురానికి తీసుకువచ్చాడు ముఖాశీలరావు చీరువా తీశాడు. అందులో రెండు చీరలున్నాయి.

"ఇది నేను విడాకులు ఇచ్చిన మొదటి భార్య చీర" అన్నాడు ఓ చీర చూపించి

రెండో చీర చూపించి "ఇది నా రెండో సారి విడాకులిచ్చినచీర" అన్నాడు. పక్కనేవున్న హేంగర్ చూపిస్తూ "ఇది నీకోసం" అన్నాడు ముఖాశీలరావు.

"అక్కడ మీ చొక్కా తగిలిస్తారేంటి" అంది కాంతం.

-పి. శేషగిరిరావు (అడ్వర్‌టయిజ్‌మెంట్ మేనేజర్ దక్కన్ క్రానికల్)

---

లాటరీ



—రాగతిపండరి



గాట్లు ?

"మీ పక్కింటి పాపారావుకి మొహం నిండా ఆ గాట్లేమిటి ?" అడిగాడు అనంతం ఆనందాన్ని.

"ఏంలేదు. ఈమధ్యనే వాళ్ళావిడ పొదుపు గురించి లెకచర్లు ఇస్తోంది. దాంతో మనవాడు షేవింగ్ బ్లేడు కూడా నెల్లతరబడి మారచెడం లేదు." అసలువిషయం చెప్పాడు ఆనందం.

—ఎస్. ఎన్. రాజారావు (రైల్వే కోడూరు)

ఆటోలో-సత్యమూర్తి, మధూ-ఎడముఖం, పెడముఖం. మాటల్లేవు. ఎవరి ఆలోచనలు వారివి. ఎవరి ఆందోళన వారిది. ఎవరి బాధ వారిది.

ఇంట్లో ప్రవేశించాకా.... యిప్పుడే వస్తానంటూ బయటకు పోబోయాడు మూర్తి.

"నన్ను ఆహ్వానించి, మీరే వెళ్ళిపోవడం ఏమిటి ?" గాభరాగా అడిగాడు మధు.

దౌడ బిగించి తీవ్రంగా చూశాడు మూర్తి. ఆ చూపుకే శక్తి వుంటే మధుని కాల్చివేసేది. మధు గుండె ఝల్లుమంది.

గిరుక్కున తిరిగి తలుపులు ఢడేల్మనిమూసి వెళ్ళిపోయాడు మూర్తి.

బోనులో చిక్కుకున్నట్లు విలవిలలాడి పోయాడు మధు.

భర్త వెళ్ళిపోగానే సుడిగాలిలా దూసుకు వచ్చి మధుని కమ్మేసింది మాధవి. ఊపేసింది. హత్తుకు పోయింది. తట్టుకోలేకపోతున్నాడు మధు.

అమర పవిత్ర ప్రేమ, జీవితకాల నిరీక్షణ, జీవన సాఫల్యం, పూజాఫలం, ఏమిటేమిటో మాట్లాడేస్తున్నది మాధవి, ఉన్మాదినిలా హటాత్తుగా మాటలు వచ్చిన మూగలా.

పావుగంటలో ఆమె ఉద్వేగంతగ్గి ఈలోకానికి వచ్చింది. డైనింగ్ రూంకి అతనినిలాక్కుపోయింది. టేబుల్‌నిండా బకాసురునికి నైవేద్యంలా- స్వీట్లూ, హాట్లూ పేర్చివున్నాయి.

మధు కుర్చీలో కూర్చున్నాడుగాని మాట్లాడలేదు. వింతగా గంభీరంగా కనిపిస్తున్నాడు. ఆనందం అసలే లేదు.

"ఏం(వం)మ్మా మాటాడవ్ ?" గోముగా అడిగింది మాధవి.

"వివాహం అయినా నీలో మార్పులేదు" పొడిగా అన్నాడు మధు

ఆమె ముఖం వికసించింది. "నాది పవిత్ర ప్రేమ మధూ! పవిత్రప్రేమ మారదు, ఆరదు" అంటూ సున్నాలా పెదవులు బిగించింది.

అంటే అర్థం....

కాని మధు కదలలేదు.

ఆమె లేచింది. దగ్గరగా వచ్చింది. భుజం చుట్టూ ఆప్యాయంగా ఒక చేయి వేసి, రెండో చేత్తో స్వీటు ముక్క తుంపి అతని నోటికి అందించింది.

"నిరాహారదీక్ష !" మూతి బిగించి తల అడ్డంగా తిప్పాడు మధు.

"ఎందుకమ్మా నిరాహారదీక్ష ?" గోముగా అడిగి ముందుకు వంగబోయింది.

"మాధవీ ! అలా కూర్చో ! చెబుతా" ఆజ్ఞాపిస్తున్నట్టు అరిచాడు.

అతని స్వరంలోని కాఠిన్యానికి విస్తుబోయింది. తన మధు—తన బుచ్చిబాబు—కోపగించుకో గలడా ! నమ్మలేనట్లు దిగ్భ్రాంతిగా వుండిపోయింది.

"ఊఁ ! చెప్పు !" గద్దించాడు మధు.

నీరసంగా ఎదుటికుర్చీలో కూలబడిందామె.


# ఆత్మ రక్షణ

(లైసెన్సు అవసరం లేదు)

దొంగలు, క్రూరజంతువుల బారినుండి రక్షణకు, వినోదానికి ఫోల్డింగ్ 50 షాట్స్ ఆటోమేటిక్ మోడల్ పిస్టలు. పెద్ద శబ్దంతో మంటలను వెదజల్లుతుంది.




నలుపురంగు. ధర రు. 66/-. లెదరు కేసు, 200 షాట్లు ఉచితం. పోస్టేజీ రు. 8-50 లు అదనం. వంద అదనపు షాట్ల ఖరీదు రు. 5-లు. మీ చిరునామాను హిందీ లేదా ఇంగ్లీషులో వ్రాయండి.

**V.I.P. SALES (ABW)**
ALIGARH - 16 (U.P.)





స్థాపితం: 1957 ఫోన్ నెం: 846188

మీరు మీ ఇంటియందుండే తపాలపాఠముల ద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్సరములలో ఉత్తమ చిత్రకారులు కావచ్చును.

యావద్భారత దేశమునుండియు, విదేశముల నుండియు అనేక మంది మన విద్యాలయములో విద్యార్థులుగా చేరి ఉత్సాహముతో శిక్షణ పొందుచున్నారు.

మీరు కూడా ఈ సులభ పద్ధతులతో చిత్రకళ నభ్యసించుటకు సమ్మతించుచున్నారా? వివరముల కొరకు తొమ్మిది పది పైసల స్టాంపులను పంపండి.



**SANTHANU's CHITIRA VIDYALAYAM (A)**
C/o CHITIRAKULLAN, 179, Singanna Chetty Street,
Chintadripet, Madras- 600 002

"నీకు వివాహంఅయింది నాకూఅయింది. ఆ విషయం నీకు జ్ఞాపకం వుందనుకుంటా" అన్నాడు గంభీరంగా.

"వివాహితనైనా, నేను అన్యులు తాకని కన్య గులాబీని. స్వాతి చినుకుకోసం ముత్యపు చిప్పలా నీ కోసమే ఎదురు చూస్తున్న రాధను, మాధవా!"

ఆమె స్వరంలో జీర....కళ్ళలోముత్యాలు..

తాను వింటున్నదేమిటో మొదట అర్థం కాలేదు మధుకి "ఏమిటి! ఏమిటి మాధవీ నీవంటున్నది!"

"నిజం మధూ! తలిదండ్రుల బలవంతం వల్ల తాళి కట్టించుకున్నా. అంతే. అతనినుండి వీరోచితంగా నా కన్యాత్వాన్ని రక్షించు కుంటూనే వున్నా. నా హృదయ కవాటాల్ని తెరవ గలిగే శక్తి ఈ ప్రపంచంలో ఒక్కరికేవుంది. అది నీవే మధూ, నీవే: నీకు కాని ఈ శరీరం, ఈ హృదయం ఎవరికీ యింకెవరికీ దక్కదు గాక దక్కదు" పదునుగా ఆవేశంగా అంది.

నవలల పైత్యం బాగా తలకెక్కిన ఈ మూర్ఖురాల్ని కట్టుకుని సత్యమూర్తి ఎంత నరకం అనుభవిస్తున్నాడో కదా! మధు హృదయం జాలితో నిండిపోయింది. బాధ్యత మేల్కొంది. కర్తవ్యం గోచరించింది. నవలకు నవలే విరుగుడు. తనూ నవలల భాష ప్రయోగిస్తే గాని ఈ ఉష్ట్రపక్షి తలకెక్కదు.

"ఇప్పుడేం చేస్తానంటావ్?" మృదువుగా అడిగాడు మధు.

"అభిమానంగల అతివ ఏం చేస్తుంది? తెగువగల మగువ ఏం చేస్తుంది? రాజేశ్వరి ఏం చేసింది?"

"ఏమో నాకు తెలియదు!" తిక్కగా అన్నాడు మధు.

"లేచి పోయింది....కాని, మనం లేచి పోవద్దు పెళ్ళి చేసుకుందాం"

"మరి నీ భర్త, నా భార్య గతి ఏమిటి?"

"వాళ్ళిద్దరూ పెళ్ళి చేసుకుంటే సమస్యే లేదు. పేరు జ్ఞాపకం లేదు గాని ఒక నవలలో అలాగే జరిగింది" తేలికగా పరిష్కారం సూచించింది మాధవి.

తెగ తాగినవాడు సరిగా ఆలోచించలేడు. నవలలు తెగ చదివేవాళ్ళూ అంతే—అనిపించింది మధుకి.

"సూటుకేసు సర్దుకుని ఒకే నిముషంలో వచ్చేస్తా" లేవబోయింది మాధవి.

"కూర్చో!" గద్దించాడు మధు "నిన్ను పెళ్ళి చేసుకోడానిక్కి నేను సిద్ధంగాలేను" అన్నాడు కరకుగా.

దిగ్భ్రమగా చూసింది మాధవి "అదేమిటి! నీవు నన్ను ప్రేమించలేదా!"

"నేను నిన్ను ప్రేమించాను. కాని నా భార్యను ఇంకా ఎక్కువగా ప్రేమిస్తున్నా"


"అదెలాసాధ్యం? ఒకరు ఒకర్నే ప్రేమించాలి! ఏ దేశంలో పుణ్యగంగ ప్రవహిస్తున్నదో ఆ దేశపు పవిత్ర వాయువుల్ని పీల్చుతున్న నీవు ఇద్దర్ని ప్రేమిస్తున్నావా? భ్రమ పడుతున్నావు మధూ! నీ భార్యపట్ల నీది పవిత్రప్రేమ కాజాలదు. రవ్వంత కల్తీవుండి వుంటుంది"

"కాదు. నేను నీమీద కురిపించినదే కల్తీ ప్రేమ. ఆ ప్రేమలో భయం కల్తీ అయింది. నిన్ను ప్రేమించినా, పెళ్ళి చేసుకోవాలంటే భయం! నిన్ను చేసుకుని సత్యమూర్తి పడుతున్న బాధ చూశాక, నేనెంత అదృష్టవంతుడనో నాకిప్పుడే అర్థం అవుతోంది".

"మధూ....మధూ....మధూ...." అంటూ విలపించింది మాధవి. కన్నీళ్ళు కార్చుతూనే "మనల్ని ఆ భగవంతుడు కూడా వేరుచేయలేడు మధూ! అందుకే మనపేర్లు కూడా చక్కగా కుదిరాయి. సత్యమూర్తిపట్ల నేను కఠినంగా వున్నమాట నిజమే. అది నా వజ్ర సంకల్పం! నా హృదయ సీమ అంతటా నీవే ఆక్రమించుకొని యుండగా అతనికింక చోటెక్కడ? అందుకో నా చేయి! చేసుకో నీ దాన్ని!.... అయినా నేనంటే నీకు భయం ఎందుకు మధూ?"

"నన్నొక పిచ్చిబాబునుచేసి ఆడిస్తావని!" టక్కున చెప్పాడు మధు "నీకు నవలలు తప్ప మనుషులు అక్కర్లేదు. మనజీవితాలే నవలలు కావాలిగాని నవలల్లా జీవించడానిక్కి ప్రయత్నించకూడదు. మనం ప్రేమించుకున్నాం. బాగానేవుంది. ప్రేమికులు అసలు ఎందుకు పెళ్ళిచేసుకోవాలి? ప్రేమ, పెళ్ళి—వేర్వేరుగా మనలేవా? అలాని ఏనవలలోనూ రాసి పెట్టలేదా? ఒకర్ని ప్రేమిస్తూనే యింకొకరితో సుఖసంసారంచేయడం సుసాధ్యమే అని నిరూపించే నవలా నాయకుణ్ణి నేను! నన్నర్థం చేసుకో అబలా! నవలలన్నీ ఒకటి కానట్టే జీవితాలన్నీ ఒకటికావు. మనుషులందరూ ఒకటి కారు. ఒక్కొక్కరికి ఒక్కో ఆదర్శం వున్నట్టే నాకూ ఒక ఆదర్శంవుంది- ప్రేమ ఎందరితోనో. పెళ్ళి మాత్రం ఒక్కరితోనే- అదీ నా ఆదర్శం. ఆ ఆదర్శ పాలనకు నేను కంకణం కట్టుకున్నా. నీ చేయి నేనందుకున్నట్లయితే నాకంకణం విరిగిపోతుంది. నాగుండె బద్దలౌతుంది. అది నీ కిష్టమా?" సూటిగా అడిగాడు మధు, అలవాటులేని భాష మాట్లాడ్డానికి చెమటలు పట్టేస్తూ.

వాదం —సీతా






తడపాలి?

"ఏయ్ .... ఏమిటిది? బుద్ధిలేదూ?.... పేపర్లు తుమ్మరించావేమిటి? ఫైల్సు అన్నీ తడిసిపోయాయి." కోపంగాఅరిచాడు ఆఫీసర్ ఆనందరావు

"మరేమో .... మీ చెయి తడిపితేగాని ఉద్యోగం ఇవ్వరని చెప్పాడు మీప్యూన్.." నెమ్మదిగా అన్నాడు శంకరం.

—ఎన్. కవితాశ్రీనివాస్ (హైద్రాబాద్)

మాధవి ఆశ్చర్యంగా యింతలేసి కళ్ళతో చూస్తోంది. మధు మాటలు వింటోంటే— ఎదురుగా నవలా నాయకుడు నిలిచి మాట్లాడు తున్నట్లే వుంది!

అతడు నాయకుడు. తను నాయిక. నూటికి తొంభై తొమ్మిది నవలల్లో నాయకుడు చెప్పినట్లు బుద్ధిగా నాయిక చేస్తుంది, కనీసం చివరి చాప్టర్‌లో.

ఇప్పుడు తనేం చేయాలి?

విషమ పరిస్థితిలో కఠిన నిర్ణయం తీసుకునే నాయికలా దిగులుగా కూర్చుంది మాధవి.

తన కన్నీళ్ళు సుడిగుండంలా తిరుగుతున్నాయా? జుత్తు రేగిపోయివుందా? ముఖం పది లంఖణాలు చేసినట్టుందా? చూసుకోడానికి ఎదురుగా అద్దంలేదు.

నిరాశగా స్వరంలో సాధ్యమైనంత దైన్యాన్ని దట్టించి "ఒక కొత్త సమస్యను


# మెరిసేదంతా బంగారం కాదు



'విదేశీ' పేరుతో చాలవరకు నకిలీ సరుకులు చలామణీ అవుతున్నాయి.
వాటిమీద 'విదేశీ' మార్కులు కూడా అసలువి కాకపోవచ్చు. చాల సందర్భాలలో
వాటిని స్థానికంగా తయారు చేసి 'దిగుమతి చేసుకున్న' డబ్బాలలో, సీసాలలో 'ప్యాక్' చేస్తారు
మీ డబ్బు దండుగ చేయవద్దు. మోస పోవద్దు.

**భారతీయులుగా ఉందాం, భారతీయ సరుకులు కొందాం**

డైరక్టరేట్ ఆఫ్ పబ్లికేషన్స్, కస్టమ్ & సెంట్రల్ ఎక్సయిజ్,
న్యూ ఢిల్లీ-110002

davp 80/415

ఒక కొత్త కోణంలో పరిష్కరించే- అజ్ఞాత రచయిత రాయబోయే నవలలోని నాయకుడిలా కొత్తగా మాట్లాడుతున్నావు మధూ! కాని నా హృదయపు కోవెలలో దైవంలా ప్రతిష్ఠించిన నిన్ను తొలగించి అదే స్థానంలో యింకొకరిని ప్రతిష్టించడం సాధ్యమేనా ?" అంది.

"సాధ్యమే సాధ్వీ! నేను సాధించాను కదా! నా ఎదగదిలో తిష్టవేసుకూర్చున్న దేవతను నెమ్మదినెమ్మదిగా తరలించగలిగాను కదా"

తరువాత తరలించివేసినా, తనను తిష్టవేసుకూర్చున్న దేవతతో పోల్చినందుకు పొంగిపోయింది అమాయకురాలు!

"తరలింపు ఎలా సాధించావ్ ?" అడిగింది మెత్తగా.

"వివాహం అయినకొత్తలో- సుహాసినిలో నిన్నే చూసుకున్నా. ఆమె మాట్లాడుతోంటే- కళ్ళు మూసుకుని- నిన్నే ఊహించుకునేవాణ్ణి. ఆమెతో సినిమాకు వెళ్ళినా, నీతోనే వెళ్తున్నట్టు భావించేవాణ్ణి. ప్రతి సినిమాలోనూ ఆమెలో నిన్నే చూసేవాణ్ణి. చివరికి.... పడకగదిలో కూడా...."

"ఆఁ....ఆఁ.....పడకగదిలో కూడా.... ?" ఆర్తంగా అడిగింది

"ఆమెలో నిన్నే ఊహించుకునేవాణ్ణి"

"ఛీ.... పాడు.... మానసిక వ్యభిచారం" అంది. అలా అనడంలో తగినంత అసహ్యత ధ్వనించకపోగా, కించిత్ ఆనందం కనిపించింది.

"నీవు ఎలా అనుకున్నా సరే. కాని మానసిక శాస్త్రజ్ఞులు ఆమోదించిన పద్ధతి అది. స్త్రీ ద్వేషాన్ని పెంచుకున్న హీరో- మానసిక రోగాన్ని నయం చేయడాన్కి డాక్టరయిన హీరోయిన్ ప్రేమ నటించి, డ్యూయట్లుపాడి. పడకగది కూడా వెళ్ళి, హీరోకి రోగం నయం కాగానే — ఇదంతా నటన సుమా- అని చెప్పే నవలలు, సినిమాలు ఎన్నిలేవు ?"

నిజమే సుమా అనిపించింది మాధవికి. "అంతేనంటావా ?" అంది నీరసంగా.

"అంతేకాదు, వారం రోజుల్లోగా మీరిద్దరూ చిలకాగోరింకల్లా తయారై మాయింటికి రాకపోతే—ఈ జన్మలో నీ ముఖం చూడను" హటాత్తుగా లేచి, చరచర బయటకు వెళ్ళిపోయాడు, ఇఫెక్ట్ కోసం! బయటపడి హాయిగా నవ్వుకున్నాడు.



### లక్షప్రేమ

"నీకు నా ప్రేమని ఎలాచెప్పాలో, నిన్ను పెళ్ళికి ఎలా ఒప్పించాలో అర్థం కావడం లేదు" మొత్తుకున్నాడు మోహన్ మోహినితో.

"ఏంలేదు, మూడు ముక్కలు చాలు" అంది మోహిని హొయలుపోతూ.

"ఏమిటవి ?" కుతూహలంగా అడిగాడు మోహన్.

"ఒక లక్ష రూపాయలు" అంది మోహిని.

—జి. శ్రీనాధ్‌ప్రసాద్ (రాజమండ్రి)

* * *

సత్యమూర్తి మతిపోయినవాడిలా ఒకగంట ఊరంతా తిరిగాడు. తెలిసిన మందులషాపులో నిద్ర మాత్రలు కొనుక్కున్నాడు, ఆనక మింగి చద్దామని. అతని హృదయం ఆతలాకుతలంగా వుంది- ఇంటికి వెళ్ళాక ఎలాంటి దృశ్యం కంట పడుతుందోనని.

ఆమె, అతడూ.... ?

ఛీ....ఛీ....

భయపడుతూనే యింట్లో అడుగుపెట్టాడు.

మహాసామ్రాజ్యాన్ని కోల్పోయిన రాణిలా డైనింగ్ టేబుల్‌మీద తలపెట్టుకుని వుంది మాధవి. పదార్థాలన్నీ అలానే వున్నాయి.

ఆశ్చర్యంగా చూస్తూ వుండి పోయాడు సత్యమూర్తి.

అలికిడి విని తల ఎత్తింది మాధవి. ఆమె కళ్ళు జ్యోతుల్లా వున్నాయి. కన్నీరు చారికలు కట్టింది. ఎంతసేపటినుండి దుఃఖిస్తున్నదో! లేచి నిలుచుంది. ఓపికలేనట్లూ, పడిపోయేట్టూ కనిపించింది.

కొంపదీసి ఆమె ఏదైనా మింగలేదు కదా!

గుండె ఝల్లుమనగా ఒక్క ఉదుటున వెళ్ళి ఆమెను పట్టుకున్నాడు మూర్తి.

పూర్వంలా ఆమె అతనిని నెట్టివేయలేదు. కళ్ళు మూసుకుని ముఖం ముందుకు చాపి స్పష్టంగా అంది "కిస్ మీ, యూఫూల్!" ✱


ఆత్మరక్షణ

(లైసెన్సు అవసరములేదు)

దొంగలు, క్రూర జంతువుల వారినుండి రక్షణకొరకు ఫోల్డింగ్ 50 షాట్లఆటోమేటిక్ అమెరికన్ మోడల్ పిస్టల్. మంచివినోదం. పెద్ద శబ్దంతో మిరుమిట్లుగొల్పే మంటను వెదజల్లుతుంది.




వి.పి.పి. ద్వారా మీ ఇంటివద్దకు పొందుటకు మాకు వ్రాయండి. ధర రు 66/- లెదర్ కేస్, 200 షాట్లు ఉచితం. రు8-50 పోస్టేజి అదనం. అదనపు 100 షాట్లకు రు 5/-. మీ చిరునామాను హిందీ లేదా ఇంగ్లీషులో వ్రాయండి

AMERICAN SALES (ABP)
Post Box No. 129, Aligarh, U.P.



ఇంటి దగ్గరే వుండి యువతీయువకులు తేలికగా నేర్చుకోడానికి వీలుగా పుస్తకాలు

అంబడిపూడి

శత్రు భయం లేకుండా శక్తితో వుండండి
1) కరాటే-10 పుస్తకాలు [250 చిత్రాలకు పైగా] సెట్టు 30/ రూ

2) ఇంగ్లీషు-హిందీ అరవం, మాట్లాడేయడానికి మూడు భాషల పుస్తకాల సెట్టు 15/రూ
3) అందంగా బలంగా ఆరోగ్యంగా శరీరాన్ని పెంచడానికి

బాడీబిల్డింగ్
5 పుస్తకాల సెట్టు 200 చిత్రాలకుపైగా (లావు బరువు తగ్గించడానికి, పెంచడానికి, పొడవు పెరగడానికి) సెట్టు 20/రూ.

4) స్త్రీలు అందంగా అలంకరించుకోడానికి మేకప్ రహస్యాలు సింగారం సచిత్రంగా 10/రూ

ఏ సెట్టు కావలసినవారు ఆ సెట్టు ఖరీదు మనియార్డరు ద్వారా పంపిన రిజిష్టరు పోస్టులో పంపుతాము. వి.పి.పి పద్ధతి లేదు

జలజ ప్రచురణలు
విజయవాడ-3 VANI PUBS